క్లుప్తంగా

అనాథ వృద్ధాశ్రమానికి కూలర్లు బహూకరణ



కూలర్లు అందజేస్తున్న డాక్టర్ గుర్వయ్య - విజయవాణి దంపతులు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమానికి శుక్రవారం కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ కంభంపాటి గుర్వయ్య-విజయవాణిలు తమ కుమార్తె డా.జయశ్రీ జ్ఞాపకార్థం రెండు కూలర్లు అందజేశారు. కార్యక్రమంలో వంశీకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది కలకొండ దశరథ, మైసూరారెడ్డి, సల్వాది కళ్యాణి, చిప్పల అంజి, ఆశ్రమ నిర్వాహకురాలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన



కాగితరామచంద్రాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శుక్రవారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, వైద్య సిబ్బంది కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ, మంగ, గీత, మహేశ్వరి, పద్మావతి, జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా లయన్స్ క్లబ్



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని విద్యానగర్‌లో దాసోజు రమణాచారి అతని భార్య మృతి చెందడంతో వారి పిల్లలు అనాథలయ్యారు. దీంతో శుక్రవారం లయన్స్ క్లబ్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ. 50 వేల ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి రూ.40 వేలు, క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బటు మధు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, జిలకర రామస్వామి, కర్రి సూర్యనారాయణరెడ్డి, లింగబోయిన రామకృష్ణ, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, విశ్వనాథం, కనకయ్య తదితరులున్నారు.

చీరల పంపిణీ



కోలాట బృందానికి చీరలు పంపిణీ చేస్తున్న జోగు సరోజనిపిచ్చిరెడ్డి

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన కోలాటం మహిళ బృందానికి శుక్రవారం జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ జోగు సరోజనిపిచ్చిరెడ్డి, ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవిందొరెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలకు మహిళలు కోలాటం రూపంలో జీవం పోయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంద్ర సైదిరెడ్డి, కోలాట మాస్టర్ బచ్చలకూరి రాంబాబు, చంద్రయ్య, పకీరా, రాంబాబు, సైదులు, బత్తిని రాములు తదితరులున్నారు.

విద్యార్థులు కళా రంగంలో రాణించాలి



కోలాట ప్రదర్శన నిర్వహిస్తున్న చిన్నారులు

హుజూర్‌నగర్‌రూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, కళా రంగాల్లో రాణించాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం బూరుగడ్డలో శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి తిరుకల్యాణం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ షేక్ సలీమారంజాన్, ఆలయ చైర్మన్ గండు సైదులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కాగా గ్రామంలో శ్రీరామాంజనేయ ఆసరా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల కోలట ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరక్కాయయలగూడెం సర్పంచ్ కీత జయమ్మధనమూర్తి, ఎంపీటీసీ చీకూరి రాజారావు, ఆసరా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చిమట సైదులు షేక్ అలీసాషా, కీత కృష్ణమోహన్, వెంకటయ్య, శ్రీను, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

మఠంపల్లి : మఠంపల్లిలోని శుభవార్త చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫిలాత్‌రాజు ఏసు క్రీస్తుకు శిక్ష విధించడం మొదలుకొని మొత్తం 14 ఘట్టాలుగా, భటులు కొరడాలతో కొడుతుండగా రక్తధారలతో శిలువమోస్తూ, అనంతరం సిలువపై సమాధి చేయడం వరకు వివిధ సన్నివేశాలను ఆద్యంతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం చర్చిలో విచారణ గురువులు మార్టిన్ భక్తులను ఆశీర్వదించారు. ఏసుక్రీస్తుగా కందుల కిరణ్‌కుమార్‌రెడ్డి, మేరీమాతగా జ్యోతి భానుతో పాటు వెరోనికమ్మ, ఫిలాత్‌రాజు, బరబ్బాస్, భటులు తదితర పాత్రలు అద్భుతంగా ప్రదర్శించారు. రఘునాథపాలెం, చౌటపల్లి, యాతవాకిల్ల, పెదవీడు, అల్లీపురం తదితర గ్రామాల్లోని చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు, చర్చి కమిటీ సభ్యులు ఆదూరి కిశోర్‌రెడ్డి, గాదె జయభారత్‌రెడ్డి, గాలి చిన్నపరెడ్డి, జార్జిరెడ్డి, ఇన్నారెడ్డి, టీఆర్ బాలశౌరెడ్డి, లూర్దు మారెడ్డి, ఆంథోనిరెడ్డి, లూర్దురెడ్డి, థామస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి ప్రకాష్‌బాబు, దైదారాయలు, కాకుమాను జోసెఫ్, బాల్‌రెడ్డి, ఎలియాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి క్రైస్తవులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల వ్యాప్తంగా గల చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సువార్త గాయకులు ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాస్టర్లు జి.ముక్తేశ్వరరావు, నాని, జయరాజు, యేసురత్నం, బాలసుబ్రమణ్యం, గాబ్రియేలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

పెనుయేలు వర్షిప్ చర్చిలో..

గరిడేపల్లి : మండలంలోని వెలిదండలో గల పెనుయేలు వర్షిప్ సెంటర్‌లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్ జేజే సామ్యూల్ సన్ మాట్లాడారు. కార్యక్రమంలో సుధాకర్, ఫిలిప్స్, సుదర్శన్, ఏలియా, స్టీ ఫెన్‌పాల్, మనోకు, డాక్టర్ సురేష్, సాల్మన్‌రాజు, నా గరాజు, అన్నమ్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని పెనుయేలు వర్షిప్ కేంద్రంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెనుయేలు సంస్థ వ్యవస్థాపకుడు బిషప్.డా.జె.సుదర్శనం యేసు క్రీస్తు గొప్పతనం గురించి వివరించారు. ప్రపంచ మానవాళి కోసం యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని చెప్పారు. కె.రాజు, కరుణ, సువార్తరాజు, తిరుమల, తబితమ్మ, లూథియా, రాహేలమ్మ, ఉదయ్ పాల్గొన్నారు.



మఠంపల్లిలో సిలువ మోసుకుంటూ ప్రదర్శనగా వెళ్తున్న క్రైస్తవులు



కోదాడఅర్బన్ : బాప్టిస్ట్ చర్చిలో

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు శరీర దేవాలయం ఆధ్వర్యంలో విచారణ గురువులు రెవా తుమ్మా ఇన్నారెడ్డి చర్చిలో క్రైస్తవులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం యేసుక్రీస్తు వేషధారణలో పల్లె శ్రీధర్‌రెడ్డి, మేరిమాత వేషధారణలో జక్కి భరణి, భటుల వేషధారణలో లక్కమళ్ల రత్నంపల్లి భాగ్యరాజు, పాదిల రాజు, తదితరులు శిలువ మార్గం నిర్వహించారు. కామళ్ల రాజు, లంకరాజు, క్రైస్తవులు పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : పట్టణంలోని నయానగర్‌లో గల బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ రెవ యేసయ్య ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఏసు ప్రభువును ఆరాధించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బొల్లికొండ కోటయ్య సహకారంతో క్రైస్తవ భక్తులకు అన్నదానం చేశారు. అలాగే 19వ వార్డులో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. నడిగూడెం ఎంపీపీ జ్యోతి మధుబాబు, మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు జానకి యేసయ్య, నాగేశ్వరరావు, శ్యామ్, జాన్, కేవి ప్రసాద్, మేరమ్మ, ప్రవంతి, కోటయ్య, జయరాజు, గాంధీ, వీరేంద్రనాథ్, సురేష్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లోని వీధులగుండా క్రైస్తవులు సిలువను మోస్తూ భజనలు, పాటల ద్వారా ప్రజలకు ఏసు ప్రభు శాంతి సందేశాన్ని వినిపించారు. భక్తులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో సిలువ మోస్తున్న పల్లె శ్రీధర్‌రెడ్డి



నేరేడుచర్లలో..



మేళ్లచెరువులో..

సీఎస్ఐ చర్చిలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని తిలక్‌నగర్ సీఎస్ఐ పెద్ద చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పరిశోమ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. పాస్టర్ శాంత రాజు, యూత్ కమిటీ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే నిర్వహించారు. రాంపురం లూర్దుమాత చర్చి ఆధ్వర్యంలో రాంపురం, నేరేడుచర్ల గ్రామాల్లోని పురవీధుల్లో ఏసుక్రీస్తు శిలువ యాత్ర నిర్వహించారు. చర్చి ఫాదర్ వేముల సాగర్‌రాజు ఆధ్వర్యంలో చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. అలాగే మండలంలోని దిర్శించర్ల బాప్టిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చర్చిల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



హుజూర్‌నగర్‌లో..



గరిడేపల్లి : వెలిదండలోని పెనుయేలు చర్చిలో..



మునగాలలో..

కాంగ్రెస్ హయాంలోనే ముస్లింల అభివృద్ధి

● మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవరంలో గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్.లతీఫ్ ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆమె పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, వేమూరి మధు, సుభాష్‌రెడ్డి, నాగుల్‌మీరా, సైదా, ఖాజా, జానిమియా తదితరులు ఉన్నారు.



ఎర్రవరంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కమనీయం.. వేణుగోపాలస్వామి కల్యాణం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహవేణుగోపాలస్వామి ఆలయంలో తిరుకల్యాణ అధ్యయనోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీవేణుగోపాలస్వామి రుక్మిణీ సత్యభామ కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, స్వామి అమ్మవార్లకు ఆరాధన, సేవాకాలం, ఆరగింపు, మంగళశాసనం, తీర్థప్రసాద గోష్ఠి, ధ్వజారోహణం, గరుడముద్ద, యజ్ఞశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, గరుడహోమం, నిత్యపూరాణహుతి, బలిహరణ, ఆరగింపు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి శ్రీ వేణుగోపాలస్వామి రుక్మిణీ సత్యభామ సమేతముగా గజవాహన సేవ, గోదాదేవి పల్లకీ సేవతో ఎదుర్కోలు నిర్వహించారు. తదనంతరం స్వామివారి కల్యాణానికి మట్టపల్లి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంతో పాటు గోపాలపురం సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, ఎంపీటీసీ చీకూరి రాజారావు, బూరుగడ్డ మాజీ సర్పంచ్ రాధికాఅరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్‌తో పాటు పలువురు భక్తులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. అర్ధరాత్రి 2 గంటల వరకు స్వామివార్ల కల్యాణం అత్యంత వైభవంగా కొనసాగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి రజిత, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ షేక్ సలీమారంజాన్, ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు, ధర్మకర్తలు సురబీ కుషల్, పవన్‌కుమార్, గురవయ్య, రామకృష్ణ, మట్టపల్లి, అంజమ్మ, కొత్త కళావతి, కిరణ్‌గౌడ్, అర్చకులు ముదుంబై శ్రీనివాసాచార్యులు, అనంతరచార్యులు, సప్తగిరిచార్యులు, యజ్ఞాచార్యులు, మనోహరచార్యులు, హరీష్‌కుమార్‌చార్యులు, కిరణ్‌గౌడ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



స్వామి, అమ్మవార్ల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పిల్లుట్ల రఘు జన్మదిన వేడుకలు




పేదలకు బియ్యం అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ ఇన్‌చార్జ్ వెంకన్న

హుజూర్‌నగర్ : పట్టణంలో ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు, మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో గల నాలుగు నిరుపేద కుటుంబాలకు ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రఘున్న చేయూత ద్వారా 200 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, సభ్యులు శివారెడ్డి, ఎస్.సాయి విరాట్, డి.సురేష్, ఎ.శ్రీను, డి.బాబురావు, మోక్షిత్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపుకార్డులు ఇవ్వాలి

హుజూర్‌నగర్ : హమాలీ కార్మికులకు సివిల్ సప్లయ్ అధికారులు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో సివిల్ సప్లయ్ గోదాముల వద్ద యూనియన్ అధ్యక్షుడు తోట లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హమాలీ కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డులు కూడా మంజూరు చేయాలని కోరారు. కార్మికులకు అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడంతో వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలు అందడం లేదని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సీహెచ్.వెంకన్న, శీలం వీరబాబు, పిట్ట శ్రీను, పంగ జానకి, ఎం.నర్సింహరావు, సీహెచ్.నాగరాజు, శీలం కిష్టయ్య, గోవింద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ అధ్యక్షుడు గురువయ్య

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అమరవరంలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా వరికోతలు ప్రారంభమైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు షేక్ సైదా, బుద్ధి బాలసైదులు, రైతులు తోట సైదయ్య, గురుస్వామి, సైదిరెడ్డి, రమణ, లక్ష్మమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని కఠినంగా శిక్షించాలి

మోతె : పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీలో ఏ1 నిందితుడిగా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌ని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని విభళాపురం గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యుడు గుంటగాని ఏసు, నాగం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మోతె : ముదిరాజులు ఐక్యంగా ఉండాలని ముదిరాజ్ సంఘం కోదాడ నియోజకవర్గ నాయకుడు ముసి శ్రీను అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తుమ్మలపల్లిలో ముదిరాజుల గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బుడిగ పాపయ్య, కార్యదర్శిగా బుడిగ నరేష్, సభ్యులుగా నార్ల లింగస్వామి, సభ్యులుగా బుడిగ నితిన్, రాజు, వెంకన్న, నార్ల రంగయ్య ఎన్నికయ్యారు.

ఏఎంసీ చైర్మన్‌కు సత్కారం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, వారి కుమారుడు మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌ను స్థానిక పీర్ల కొట్టం యువజన సంఘం సభ్యులు, పెద్దలు శుక్రవారం సత్కరించారు. బాజీ ఉల్లా, ఆకుల రాము, ఆర్.వెంకటేశ్వర్లు, ఆర్.రామాచారి, ఆర్.రాజశేఖర్ పాల్గొన్నారు.

10న నిరసన దీక్ష

నడిగూడెం : రిటైర్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే నిరసన దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్ అహ్మద్ కోరారు. శుక్రవారం నడిగూడెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆ సంఘం మండల కార్యదర్శి దున్నా అంజయ్య, కోశాధికారి ఇబ్రహీం పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల : నూతన గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలో నూతన గ్రామ పంచాయతీలైన కోదండరామాపురం, నర్సింహాపురం గ్రామాలలో ఒక్కో గ్రామపంచాయతీకి రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ పట్టిందని, కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సర్పంచ్‌లు దేవరకొండ రమేష్, కారింగుల నాగమణి, ఆకుపాముల సొసైటీ చైర్మన్ వల్లపురెడ్డి రామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వేమూరి సత్యనారాయణ, కనమర్లపూడి శ్రీనివాసరావు, బొమ్మ చినవెంకన్న, సుంకి కృష్ణారెడ్డి, నాగేంద్రబాబు, గ్రామాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల పట్టాల పంపిణీ

మండలంలోని కలకోవ గ్రామ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు కోట్ల లక్షా అరవై వేల వ్యయంతో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు శుక్రవారం ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్లి సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు గన్నా భవాని, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాసరావు, ఎలక నరేందర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, వీరబాబు, నరసింహారావు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు

కోదాడఅర్బన్ : ఇఫ్తార్ విందులు మతసామరస్యాన్ని చాటుతాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం రాత్రి కోదాడ పట్టణంలోని ముస్లిం బజారులో జానీమియా జ్ఞాపకార్థం ఆయన కుమారులు అజ్జు, రహమత్‌లు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ నయీం, మాజీ సర్పంచ్ పి.సత్యబాబు, బాషమియా, సురేష్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖబరస్తాన్‌లో పనుల పరిశీలన

కోదాడఅర్బన్ : మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 25వ వార్డులో గల ఖబరస్తాన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ డీఈ పిచ్చయ్య, శానిటరి ఇన్‌స్పెక్టర్ యాదగిరి, కౌన్సిలర్ షేక్ షఫీ, బీఆర్ఎస్ నాయకులు పయిడిమర్రి సత్యబాబు, చింతల నాగేశ్వరరావు, లింగయ్య, రహీం, శ్రీను, నిజాం, మహిమూద్, అతహర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



మునగాల: గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



కోదాడఅర్బన్ : ఖబరస్తాన్‌లో అభివృద్ధి పనులపై అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే బొల్లం

నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ ఆతీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గాన్ని మూడేళ్లల్లోనే మూడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాల్లోనూ ముందున్నామన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో ఏనాడు కూడా ఇంత అభివృద్ధి జరగలేదన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సభలో గ్రామ సర్పంచ్‌లు తమ అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను పలువురు సన్మానించారు. హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, పార్థసారథి, సర్పంచ్ కీత జ్యోతిరామారావు, పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, ముప్పారపు రామయ్య, గందె వినోధ, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

మసీదులు, ఈద్గాల అభివృద్ధికి నిధులు

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో మసీదులు, ఈద్గాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పెద్ద మసీదులో మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. మసీదులో దువా, నమాజ్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, మైనారిటీ నాయకులు బాజీ ఉల్లా, సాధిక్, షఫీ, యూసుఫ్ అలీ, లతీఫ్, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, గోపిరెడ్డి, హరిబాబు, జేఎస్‌డీ, పి.ఉపేందర్, ప్రజాప్రతినిధులు, ముస్లింలు పాల్గొన్నారు.



గరిడేపల్లి : బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్

నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

కోదాడరూరల్ : రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకూ తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్‌టీపీ పట్టణ అధ్యక్షుడు నెమలి సుధాకర్ అన్నారు. ప్రభుత్వం లక్షా 90 వేల ఉద్యోగులను భర్తీ చేయాలని పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన దీక్షకు సంఘీభావంగా శుక్రవారం పట్టణ పరిధిలోని 2వ వార్డులో తెలంగాణ స్టూడెంట్ యాక్షన్ ఫర్ వేకెన్సీ (టీ సేవ్) ఫోరం ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సుధా, గుడిగంట విజయ, నవీన్, పగడాల వెంకట్‌రెడ్డి, సావిత్రి, రాజ్‌కుమార్, రమా, నాగచారి, సునీత ఉన్నారు.



కోదాడలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

చలివేంద్రాలు ప్రారంభం

మునగాల : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట, గణపవరం రోడ్డులోని అండర్ పాస్ బ్రిడ్జి కింద మునగాలకు చెందిన సేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో సందీప్ జ్యూవెలరీస్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను శుక్రవారం స్థానిక ఎస్ఐ పి.లోకేష్, సర్పంచ్ ఉపేందర్ ప్రారంభించారు. చలివేంద్రాల ఏర్పాటుకు సహకరించిన వెగ్గళం సందీప్‌ను అభినందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సేవా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరికోతలు

- 21,300 ఎకరాల్లో వరి సాగు
- ఆశాజనకంగా పంట దిగుబడి
- కల్లాల్లోనే కాంటాలు
- వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

మునగాల : మండలంలోని సాగర్ ఆయకట్టు పరిధిలో యాసంగి వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. గత వారం రోజులుగా రైతులు వరి కోతల పనుల్లో నిమగ్నమయ్యారు. స్థానిక వరి కోత మిషన్లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వరికోత మిషన్లను తెప్పించి మండలంలోని ఆయా గ్రామాల్లో సాగు చేసిన వరి పంటను కోపిస్తున్నారు. కాగా ఈ యాసంగిలో సాగు చేసిన వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని రైతులు అంటున్నారు. ఈ యాసంగి సీజన్‌లో రైతులు ఎక్కువగా చింట్లు, హెచ్ఎంటీ రకాలను సాగు చేశారు.

45 బస్తాల దిగుబడి..

కాగా ఎకరాకు 35 నుంచి 45 బస్తాల వరకు పంట దిగుబడి వస్తుందని రైతులు తెలిపారు. ధర కూడా అనుకూలంగానే ఉందని ప్రస్తుతం బస్తా (75కేజీల) ధర రూ.1700 వరకు ఉందని కొనుగోలుదారులు నేరుగా రైతుల పొలాల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే మండల పరిధిలో ప్రస్తుతం 21,300 ఎకరాలలో వరిసాగు చేసినట్లు వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు. కాగా ఒక ఎకరం పొలం కోసినందుకు చైన్ మిషన్ అయితే రూ.3,000, ఫోర్ వీల్ మిషన్ అయితే ఎకరాకు రూ.2500, టీ వీలర్ మిషన్ రూ.2,000ల చొప్పున రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా మరో 15 రోజుల పాటు వరికోత పనులు కొనసాగవచ్చని రైతులు తెలిపారు.



మునగాల పరిధిలోని ఆయకట్టులో వరి పంట కోస్తున్న యంత్రం

పొలాల వద్దే కాంటాలు



ప్రస్తుతం యాసంగి దిగుబడి ఆశాజనకంగా ఉంది. ధర కూడా అనుకూలంగానే ఉంది. కొనుగోలుదారులు పొలాల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారు. వరికోత యంత్రాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

– తూముల వీరస్వామి, రైతు,మునగాల